
GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 14-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


# సర్పంచ్ VS పంచాయతీ కార్యదర్శి




### సొంత నిర్ణయాలతో అనుమతులు

- స్థానిక నాయకుడి పర్యవేక్షణలో అనుమతుల డీలింగ్స్
- గ్రామ సభలో తెలిపిన అభ్యంతరాలకు లెక్క లేదు
- అంత నేనే అంటున్నా అధికారి?
- అధికారిక అనుమతుల జారీపై "ప్రతాప"శీ చూపుతున్న ఓ నాయకుడు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఒక గ్రామంలో గ్రామ సర్పంచ్ కి తెలియకుండా అనుమతులు ఇవ్వడం, స్థానిక నాయకుడి దగ్గర డీలింగ్స్ జరపడం పంచాయతీ కార్యదర్శి నిర్వహణానికి పరాకాష్టగా మారింది. వారం క్రితం గ్రామ సభలో అభ్యంతరాలు తెలిపిన పని కార్యదర్శి అండదండలతో నిరంభ్యంతరంగా కొనసాగుతోంది. దీనిపై క్రైమ్ మిర్రర్ ప్రతినిధి గ్రామ పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా...గ్రామసభలో అనుమతులు నిరాకరించిన విషయము వాస్తవమేనని, గ్రామ సభలో గ్రామ పాలకవర్గ సభ్యుల అనుమతులు మరియూ గ్రామస్తుల అభ్యంతరాలు పరిగణలోకి తీసుకున్న తర్వాతనే గ్రామపంచాయతీ పరిధిలో జరిగే కార్యక్రమాలకు అనుమతులు మంజూరు చేయడం జరుగుతుంది అంటూ వివరణ ఇవ్వడం జరిగింది. కానీ సదర్ కార్యదర్శి ఎలాంటి పారకవర్గ సభ్యుల అనుమతులు లేకుండానే గ్రామ సభలో తీర్మానం జరగకుండానే అనుకూల సభ్యులకు సొంతంగా అనుమతులు ఇస్తూ అధికార దుర్వినియోగం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారిగా.. గ్రామపంచాయతీ కార్యదర్శిగా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాల్సిన ప్రభుత్వ అధికారి స్థానిక నాయకుడి అనుసంధాల్లో కార్యచరణ నిర్వహిస్తున్నట్లు? గ్రామ సర్పంచిని సైతం పక్కనపెట్టి సొంత నిర్ణయాలు తీసుకుంటున్నట్లా? దీనిపైన ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి సదరు ప్రభుత్వ అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# రాష్ట్రంలో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు అమలు

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- రాబోయే 3 సంవత్సరాలలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి 99 రోజుల కార్యక్రమం చేపట్టాం
- తిరుమలాయపాలెం మండలం దమ్మాయి గూడెంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్




4లో

# గంగా జమున తెహజీబ్ సంస్కృతికి ప్రతీక తెలంగాణ

- ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కేసిఆర్ పెద్దపీఠ
- పటాన్ చెరు లో గత 27 సంవత్సరాలుగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం హర్షనీయం..
- తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ..
- భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్చెరు
- సబ్బండ వర్గాల సంక్షేమమే మా లక్ష్యం
- ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధం నిలిచిపోవాలని అల్లాను ప్రార్థించండి..
- ముస్లింల సంక్షేమానికి సంపూర్ణ సహకారం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో భారీ ఇఫ్తార్ విందు
- భారీ సంఖ్యలో హాజరైన ముస్లిం సోదరులు, సీనియర్ నాయకులు



3లో



# రాజపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

-ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందించాలి...

-యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి జిల్లా, మార్చి 13, క్రైమ్ మిర్రర్ :** రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి శుక్రవారం ఆకస్మికతనికి నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్లకు అన్ని రకాల వైద్య సేవలందించాలని కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిహెచ్సిలోని రోజు ఆసుపత్రికి ఎందరు రోగులు వస్తున్నారని, ఎందరు గర్భిణులు వైద్య సేవలు పొందుతున్నారని ఆరా తీశారు. వచ్చిన వాళ్ల వివరాలు ఆన్లైన్ లో రిజిస్టర్ చేయాలని సూచించారు. వైద్య పరీక్షలు చేసిన తర్వాత పేషెంట్లకు ఏ ఏ ట్రీట్మెంట్, మెడిసిన్స్ ఇచ్చారు అది కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ఆస్పత్రిలో ల్యాబ్, మెడికల్, లేబర్ రూమ్ లను పరిశీలించారు. గత నెలలో ఎన్ని డెలివరీలు జరిగాయని అందులో సాధారణ ప్రసవాలు ఎన్ని జరిగాయని అడిగి తెలుసుకొని సాధారణ ప్రసవాల ఎక్కువగా అయ్యేలా చూడాలన్నారు. రోగులతో మాట్లాడుతూ ఏ సమస్య తో



వచ్చారని అడిగి తెలుసుకొని వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# కవయిత్రి మొల్ల జీవితం ఆదర్శప్రాయం.

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 13(క్రైమ్ మిర్రర్):** కవయిత్రి మొల్లమాంబ జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని సంస్థాన్ నారాయణపురం కుమ్మరి సంఘం అధ్యక్షుడు సిలివేరు నర్సింహా అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో మొల్ల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మొల్ల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుమ్మరి సంఘం నాయకులు మాట్లాడుతూ... ఇలాంటి విద్యాబుద్ధులు నేరువకుండానే కవయిత్రి మొల్ల తెలుగులోకి రామాయణాన్ని అనువదించడం గొప్ప విషయం అన్నారు. పట్టుదల ఉంటే ఎలాంటి పని అయినా చేయవచ్చని మొల్ల నిరూపించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు చిలివేరు వెంకటేష్, సిలివేరు సైదులు, కేహెచ్పిఎస్ వ్యవస్థాపకులు చిలివేరు అంజయ్య,తెలంగాణ బిక్షం,లారీ బిక్షం,శంకర్, అంజయ్య,సంజీవ, బిక్షమయ్య, సోమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# హోటల్స్, ధాబాల్లో అక్రమంగా డొమెస్టిక్ సిలిండర్ల వినియోగం

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 13:** జిల్లా పౌర సరఫరా అధికారి వెంకటేష్ ఆదేశాల మేరకు శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని హోటల్స్, ధాబాలు, రిఫిల్లింగ్ కేంద్రాలపై సివిల్ సప్లయ్స్ ఎన్ఫోర్స్మెంట్,టాస్క్ ఫోర్స్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. వాణిజ్య ప్రయోజనాల కోసం అక్రమంగా వినియోగిస్తున్న 36 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సంబంధితులపై ఎసెన్షియల్ కమోడిటీస్ చట్టంలోని 6ఏ సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో సివిల్ సప్లయ్స్ అధికారులు, డిప్యూటీ తహసీల్దార్లు ఆర్. సైదులు గౌడ్, ఎం.డి. ముక్తార్, దీపక్, జ్యోతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రవీందర్ రెడ్డి, సైదులు, కుమార్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ సిబ్బంది సైదులు పాల్గొన్నారు. అక్రమంగా డొమెస్టిక్ సిలిండర్ల వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# క్రీ.శే బద్దుల అరవింద్ జ్ఞాపకార్థం

పదవ తరగతి విద్యార్థినిలకు ఎగ్జామినేషన్ కిట్స్ పంపిణీ

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 13(క్రైమ్ మిర్రర్):** క్రీ శే బద్దుల అరవింద్ జ్ఞాపకార్థం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినిలకు ఎగ్జామినేషన్ కిట్స్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అరవింద్ మిత్రులు తపస్య కామర్స్ అకాడమీ ప్రొఫెసర్ సుధీర్, రాజు, శివప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి నిరసన సెగ

- అధికారుల తీరుపై స్థానికుల అసహనం

**నిజాంపేట్: క్రైం మిర్రర్:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పార్క్లో శుక్రవారం నిర్వహించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో అధికారులకు స్థానికుల నుంచి తీవ్ర నిరసన ఎదురైంది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ఈ సదస్సులో అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. సమావేశంలో మున్సిపల్ సిబ్బంది దోమల నివారణ, తీసుకుంటున్న చర్యల గురించి వివరిస్తుండగా.. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులు దారుణంగా ఉన్నాయని స్థానికులు వారి ప్రసంగాన్ని అడ్డుకున్నారు. గత కొంతకాలంగా దోమల బెడదతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని, అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా కనీస చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. మాటలు చెప్పడం తప్ప ఆచరణలో శూన్యమని అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీనితో పాటు, రోడ్లపై ఇష్టానుసారంగా సాగుతున్న వ్యాపారాల వల్ల ట్రాఫిక్ మరియు ఇతర ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వెంటనే వాటిని క్రమబద్ధీకరించాలని ప్రజలు అధికారులను డిమాండ్ చేశారు. స్థానికుల ఆందోళనతో స్పందించిన డిప్యూటీ కమిషనర్ జోక్యం చేసుకున్నారు. ఇకపై కాలనీల్లో దోమల నివారణకు పక్కాగా చర్యలు తీసుకుంటామని, అలాగే ప్రజలు దృష్టికి తెచ్చిన ఇతర సమస్యల పరిష్కారానికి వేగంగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.



# వంగపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు

**చౌటుప్పల్. మార్చి 13. క్రైమ్ మిర్రర్:** యాదగిరిగుట్ట మండలం, వంగపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్య సిబ్బంది హాజరు, రోగులకు అందిస్తున్న చికిత్స, మందుల లభ్యత తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని , ఎక్స్పైర్ అయిన మందులను వెంటనే తీసేవేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సేవలు




అందించాలని సూచించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వైద్య సేవలు, విధానాన్ని కూడా ఆయన వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంగా జమున తెహజీబ్ సంస్కృతికి ప్రతీక తెలంగాణ

**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 13:** గంగా జమున తెహజీబ్ సంస్కృతికి ప్రతీక తెలంగాణ రాష్ట్రమని, దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో ముస్లింల ఆర్థిక అభ్యున్నతికి పెద్దపీట వేసిన మహోన్నత నేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి మహమ్మద్ అలీ అన్నారు. గత 27 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కే దక్కిందని ప్రశంసించారు. శుక్రవారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మహమ్మద్ అలీతో పాటు, శాసనమండలి మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మహమూద్ అలీ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం రాష్ట్రంలోని ముస్లింల అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి మరువలేనిదని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ.. గొప్ప సెక్యులర్ వాదిగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నిలిచిపోతున్నారని అభినందించారు. సొంత నిధులతో ఆశిర్ఖానాలు, మసీదులు, దర్గాలు నిర్మించడం అభినందనీయమన్నారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఇరాన్ ఇజ్రాయిల్ అమెరికా యుద్ధం ముగిసిపోయేలా అల్లాను ప్రార్థించాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో పుష్కలంగా వర్షాలు కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించాలని కోరారు. నియోజకవర్గంలో కులం మతం ప్రాంతాలకు అతీతంగా పరమత సహనం పెంపొందిస్తున్నామని తెలిపారు. ముస్లింల అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముస్లింలకు తగు ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆతుకూరి మొల్లమాంబ జయంతి





చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి, ఆరెగూడెం గ్రామంలో

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో కవయిత్రి శ్రీ ఆతుకూరి మొల్లమాంబ 586 వ జయంతి ఉత్సాహం గ్రామ అధ్యక్షుడు నీలకంఠ0 నరేష్ ఆధ్వర్యంలోఅంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. ఆనాటి కాలంలో మహిళ లలో అభ్యుదయ భావాలు కల్గించిన మాత్రుమూర్తి ఆమె. స్త్రీ కి విద్య అవసరం లేదు. అక్షరాస్యత వైపు అడుగులు వేయాల్సిన పనిలేదని మహిళలను పక్కనపెట్టిన ఆ రోజుల్లో తన కలంతో అందరికీ సమాధానం చెప్పి రామాయణాన్ని తెలుగులో రచించిన తొలి తెలుగు కవయిత్రి. . ఇంతకు ఇంత గొప్ప చరిత్ర కల్గిన ఆమె ఎవరు తెలుసుకోవాలని ఉందా అయితే ఈ స్టోరి ని చదవాల్సిందే. తొలి తెలుగు కవయిత్రి. రామయణాన్ని తొలిసారిగా తెలుగులో రచించిన మొల్లమాంబ 15 వ శతాబ్ధానికి చెందిన మహోన్నత వ్యక్తి. ఆ కాలంలో స్త్రీ కవిత్వంపై, సూద్ర కవిత్వంపై పూర్తిగా నిషేదం ఉన్నా... సరస్వతీ తనయులుగా ఉన్న స్త్రీలు సాహిత్యంలో ఏ మాత్రం తక్కవ కాదని, ప్రకృతిని ఆరాధించి, సమాజాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరు సాహిత్య ప్రియులేనన్న సత్యాన్ని అక్షర రూపం చేసింది ఆ మహనీయ మూర్తి. స్పంధించే హృదయం ఉంటే చాలు సాహిత్యం లో స్త్రీలు కూడా తక్కువ కాదని నిరూపించింది మొల్లమాంబ బడుగు, బలహీన వర్గాల నుండి ఉద్భయించిన తొలి తెలుగు కవయిత్రి.. 24 వేల శ్లోకాలతో, 7 ఖండాలతో ఉన్న రామాయణాన్ని 871 శ్లోకాలతో, 8 ఖండాలతో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో సంక్షిప్తంగా, సరళ భాషలో అందరికీ అర్థమయ్యే రీతిలో రామయాణాన్ని రచించి తెలుగు తొలి కవయిత్రి ..ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం, ముద్దసాని రమణారెడ్డి,కుమ్మరి కుల సంఘం నాయకులు ఊట్కూరి రమేష్, నీలకంతంవిజయ లింగస్వామి, ఊట్కూరి నరసింహా, సిలువేరు బాలకృష్ణ, గ్రామ ప్రజాప్రతినిధులు , ఏర్పుల యాదయ్య,గంట్ల రవీ, నూతి తిరుమలేష, ఏర్పుల వెంకటేశం, ఈరటి మహేష, గుండెబోయిన శంకర, ఆశ వర్కర్లుమోర అండాలు,దూలం కృష్ణ,భైరబోయిన యాదయ్య, బత్తుల సాయి, భైరబోయిన స్వామి, యాట వేణు, ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఆరెగూడెంలో:** నల్గొండ జిల్లా చిట్యాల మండలం పరిధిలోని అరేగూడెం గ్రామంలో శ్రీ మొల్లమాంభ కుమ్మరి కుల సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ కవయిత్రి అతుకూరి మొల్లమాంభ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ హాజరై మాట్లాడుతూ, తెలుగు సాహిత్యంలో అతుకూరి మొల్లమాంభ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఆమె రచనలు సమాజానికి మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. అనంతరం ఉప సర్పంచ్ జంజి రాజు కూడా మాట్లాడి, యువత ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం నాయకులు తాడురి చంద్రం, మండల కన్వీనర్ పాకాల దినేష్, ఏరుకొండ నర్సింహా, నీలకంత లింగస్వామి, ఆరూరి శ్రీను పాల్గొన్నారు. అలాగే గ్రామ కుమ్మరి సంఘం అధ్యక్షులు ఆరూరి నర్సింహా, ఉపాధ్యక్షులు ఆరూరి తిరుమలయ్య, కార్యదర్శి ఆరూరి వెంకన్న, కార్యవర్గ సభ్యులు, కుల సంఘం పెద్దలు, వివిధ కుల సంఘాల నాయకులు మరియు గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## గీత కార్మికుడి కుటుంబానికి ఖానా సహకారంతో కుట్టు మిషన్ అందజేత

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఎం తుర్కపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు పల్సం స్వామి గౌడ్ తండ్రి సత్తయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందడంజరిగింది.అతనికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.వారి కుటుంబ పరిస్థితిని స్థానిక గౌడ సంఘం నాయకులు మరియు కల్లు గీత కార్మిక సంఘం మండల కార్యదర్శి పల్సం స్వామి విజ్ఞప్తి మేరకు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు జిల్లా అధ్యక్షులు రాగిరు కిష్టయ్య కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ వారిని,వారి ప్రతినిధి నాతి గణేష్ ని సహకరించాలని కోరడంతో వారు పల్సం స్వామి గౌడ్ కుటుంబ పోషణ కోసం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో కుట్టు మిషన్ ను వారి గ్రామానికి వెల్లి వారి ఇంటి వద్ద అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరాములు,సంఘం జిల్లా అధ్యక్షులు రాగిరు కృష్ణయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు గోకారం మాజీ సర్పంచ్ మద్దెల రాజయ్య స్థానిక సొసైటీ అధ్యక్షులు పల్సంమచ్చగిరి,వలిగొండ మండల ఉపాధ్యక్షులు వలిగొండ సొసైటీ అధ్యక్షులు కొండూరు అంజయ్య మండల సోషల్ మీడియా బాధ్యులు జువ్వగాని శ్రీకాంత్ గ్రామ గీత కార్మికులూ పల్సం బిక్షపతి నోముల నరేందర్ పల్సం మత్స్యగిరి పల్సం రవి నోముల బిక్షపతి గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## లోవోల్టేజ్ అప్రకటిత విద్యుత్ కోతలపై బిజెపి మండల శాఖ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా





**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ వలిగొండ మండలశాఖ,కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో లో వోల్టేజ్ సమస్యల పైన అప్రకటిత విద్యుత్ కోతలపైన నిరసన కార్యక్రమం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొత్త రామచంద్రు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు నిరసన కార్యక్రమం వలిగొండ పట్టణంలో ధర్నా,ఆతరువాత సబ్ స్టేషన్ కార్యాలయంలో ఏఈకి రైతు సమస్యల పైన మెమోరండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా,నాయకులు మాట్లాడుతూ రైతులకు ఈకాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన 24 గంటల విద్యుత్తును అందించాలని, ఎలాంటి కోతలు లేకుండా లోవోల్టేజ్ సమస్యలు లేకుండా విద్యుత్తు సరఫరా చేయాలని ఈ వేసవి కాలంలో రైతుల పంటలు ఎండకుండా రైతులను ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా డిమాండ్ చేసింది. లేని యెడల మండలంలోని అన్ని సబ్ స్టేషన్ ల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం,పోతంశెట్టి రవీందర్,సి ఎన్ రెడ్డి, జిల్లా నాయకులు బందారపులింగస్వామి,రాచకొండ కృష్ణ, అశోక్ రెడ్డి,రాములు, పుల్లయ్య,అంజయ్య, ఆనంద్,మండల పదాధికారులు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, వార్డ్ మెంబర్లు, రైతులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైడేఫ్రైడే కార్యక్రమం నిర్వహణ



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా చిట్యాల మండలం పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ నాగంపల్లి శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా డ్రైడేఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు పెరిగి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని అధికారులు సూచించారు. గ్రామంలోని ఇళ్ల పరిసరాలు, నీటి ట్యాంకులు, కాలువలు పరిశీలించి ప్రజలకు పరిశుభ్రతపై సూచనలు ఇచ్చారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని పాటిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సర్పంచ్ నాగంపల్లి శ్యామ్ సుందర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జుంజు రాజు, పంచాయతీ సెక్రటరీ శారద, ఆశా వర్కర్లు, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకాపర్తి గ్రామంలో డ్రైడేఫ్రైడే కార్యక్రమం నిర్వహణ



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా చిట్యాల మండలం పరిధిలోని చిన్నకాపర్తి గ్రామంలో ఈరోజు గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా డ్రైడేఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు పెరిగి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని అధికారులు సూచించారు గ్రామంలోని ఇళ్ల పరిసరాలు, నీటి ట్యాంకులు, కాలువలు పరిశీలించి ప్రజలకు పరిశుభ్రతపై సూచనలు ఇచ్చారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని పాటిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లావణ్య రఘు పంచాయతీ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి వార్డ్ మెంబర్లు, దయాకర్ మధు నరసింహ నాగరాజ్ ప్రశాంత్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన హుండీ లెక్కింపు



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీమత్స్యగిరి నరసింహాస్వామి దేవస్థానంలో భక్తులు సమర్పించిన కానుకల హుండీలు విప్పి లెక్కించగా 148 రోజులు 4 నెల 24 రోజులుకు గాను రూ.15,92,030 /- లు శ్రీ స్వామి వారి కళ్యాణ కట్నాలు రూ.25,828/- మరియు నిత్యాన్నప్రసాదం రూ.13,581 /లు ఆదాయము వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సల్వాది మోహన్ బాబు తెలిపారు. ఈ లెక్కింపు సహాయ కమీషనర్,దేవాదాయ ధర్మదాయశాఖ, నల్లగొండ వారిచే డిప్యూట్ చేయబడిన వెంకటేశం కార్యనిర్వహణాధికారి శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం మహాదేవపురం పర్యవేక్షణలో జరిగినది. ఈహుండీ లెక్కింపులో వెంకటాపురం గ్రామ సర్పంచ్ కర్నేకంటి కళమ్మయాదయ్య, దేవస్థానం మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, అర్చకులు, సిబ్బంది, కెనరా బ్యాంకు సిబ్బంది వెంకట్, స్వామి, శ్రీ సాయి సేవాసమితి సభ్యులుహైదరాబాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు అమలు




**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** రాష్ట్రంలో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాల మూడు నెలలు గడిచిందని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నామని తెలిపారు. గ్రామాలు, పట్టణాలలో రోడ్లు, డ్రైయిన్లు ఇతర ఇతర మౌళిక వసతుల కల్పన పనులు ప్రాధాన్యతతో చేపట్టామని, క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం 99 రోజుల కార్యక్రమం చేపట్టిందని అన్నారు. దమ్మాయిగూడెం గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్య శనివారం వరకు పరిష్కారం అవుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే నూతన రేషన్ కార్డులు జారీ, 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా వంటి అనేక హామీలను అమలు చేశామని అన్నారు. ఏప్రిల్ నెలలో మరో విడత ఇందిరమ్మ ఇండ్లు ప్రజలకు మంజూరు చేస్తామని, రాబోయే మూడు సంవత్సరాలలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందించే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుందని మంత్రి తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా దమ్మాయిగూడెం గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల పాటు చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులకు శిక్షణ అందించామని, మొదట గ్రామంలో పారిశుద్ధ్యం పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ పై దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీకి విడుదలైన నిధులు వినియోగిస్తూ 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా రోడ్లను క్లీన్ చేయడమే కాకుండా అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను కూడా శుభ్రం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ సిలారు సాహెబు, సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం కష్టాలు

## ముక్కి ముద్దవుతున్న దొడ్డు బియ్యం

## నిల్వ చేసే స్థలం లేక డీలర్ల సతమతం!






**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పథకం, మర్రిగూడ మండలంలో అటకెక్కినట్లు కనిపిస్తోంది. రేషన్ షాపుల్లో పేరుకుపోయిన పాత దొడ్డు బియ్యం నిల్వలు, కొత్తగా వస్తున్న సన్నబియ్యానికి శాపంగా మారాయి. అధికారులు నిర్లక్ష్య వైఖరి వల్ల ఈ బియ్యం నిల్వలు, ఇప్పుడు తీవ్రమైన సమస్యగా పరిణమించాయి. ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీని ప్రారంభించక ముందు, గతంలో ఉన్న పాత దొడ్డు బియ్యం నిల్వలు, ఇంకా రేషన్ షాపుల్లోనే పడి ఉన్నాయి. నెలల తరబడి వీటిని ఎవరూ పట్టించుకోకపోవడంతో, ఆ బియ్యం ముక్కిపోయి, పురుగులు పట్టి, తుట్టెలు కట్టి పూర్తిగా పాడైపోతున్నాయి. ఈ దుస్థితి వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. దొడ్డు బియ్యానికి పట్టిన పురుగులు, బూజు ఇప్పుడు కొత్తగా వస్తున్న సన్నబియ్యానికి కూడా సోకుతున్నాయి. ఫలితంగా ప్రజలకు నాణ్యమైన బియ్యం అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదనే చెప్పుకోవాలి. నిల్వ ఉన్న దొడ్డు బియ్యం కారణంగా, రేషన్ షాపుల్లో కొత్త స్టాక్ నిల్వ చేయడానికి చోటు లేకుండా పోతోందని, కొన్ని షాపుల్లో అయితే దొడ్డు బియ్యం ఉండటం వల్ల, కొత్తగా వచ్చే సన్నబియ్యం బస్తాలను ఎక్కడ వేయాలో, తెలియక డీలర్లు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. ప్రభుత్వం నిర్ణయం.. డీలర్లకు తప్పని తిప్పలు ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం రాబోయే మూడు నెలల బియ్యాన్ని, ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది. అయితే, ఇప్పటికే పాత బియ్యంతో షాపులు నిండిపోవడంతో, ఈ మూడు నెలల నిల్వను ఎలా సర్దుబాటు చేయాలో తెలియక డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాత బియ్యాన్ని అధికారులు వెంటనే తరలించకపోతే, కొత్తగా వచ్చే సన్నబియ్యం కూడా పాడైపోతుందని, ప్రభుత్వం కేటాయించిన స్థలంలో నిల్వ చేయడం, ఇప్పుడు అసాధ్యంగా మారిందని తెలుస్తుంది. స్పందించని అధికారులు.. ఆందోళనలో ప్రజలు మండల వ్యాప్తంగా పలు రేషన్ షాపుల్లో ఇదే దుస్థితి నెలకొన్నా, అధికారుల స్పందన మాత్రం శూన్యమని ప్రజలు విమర్శిస్తున్నారు. పాత బియ్యాన్ని తిరిగి తరలించాలని, వేరే ప్రాంతాలకైనా మార్చాలని కూడా, అధికారులు ఆలోచన చెయ్యకపోవడంపై పలు విమర్శలకు తావిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను గమనించి, మగ్గిపోతున్న దొడ్డు బియ్యాన్ని తక్షణమే తొలగించాలని, తద్వారా సన్నబియ్యం పంపిణీని సజావుగా సాగాలని మండల ప్రజలు కోరుతున్నారు. నిర్లక్ష్యం వహిస్తే ప్రజలకు నాణ్యమైన బియ్యం అందడం కష్టమని, ప్రభుత్వ ఆశయం నెరవేరదని వారు ఆందోళన చెందుతున్నారు.. ఇక అధికారుల చర్యలు ఏ విధంగా ఉండబోతున్నాయో చూడాల్సి ఉంది..

## విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి ఎంఈఓ భాస్కర్



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శనివారం నుండి ప్రారంభం అవుయ్యే పదోతరగతి వార్షిక పరీక్షలను విద్యార్థులు ఒత్తిడి లేకుండా, ప్రశాంతంగా రాయాలని ఎం ఈ ఓ భాస్కర్ సూచించారు. వలిగొండ మండల కేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాల్లో 522 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని, 33 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు .ఉదయం 8:30 గంటల నుంచే కేంద్రాల్లోకి అనుమతిస్తామని, స్మార్ట్ వాచ్ లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షా ప్యాడ్స్ హాల్ టికెట్ పెన్ను పెన్సిల్ మెటీరియల్స్ నీ విద్యార్థులు అందుబాటులో ఉంచుకొని, నిబంధనలు పాటిస్తూ పరీక్షలు రాయాలి అని ఎంఈఓ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## అంగన్వాడిలో అక్షరాభ్యాసం నిర్వహించిన సర్పంచ్ బొడిగే లింగస్వామి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో శుక్రవారం అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ బొడిగే లింగస్వామి విద్యార్థులచే అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి చిన్న పిల్లలకుఅన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంగన్వాడి సిబ్బందితో కలిసి సహపంక్తి భోజనం చేశారు.గ్రామంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు తదితర సామాగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకమండలి సభ్యులు,అంగన్వాడి సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

దైద రవీందర్

**రామన్నపేట క్రైమ్ మిర్రర్:** రామన్నపేట మండలం దుబ్బాక గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు గట్టు నరేందర్ సోదరుడు గట్టు రవి కుమార్తె కుమారుని నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండాల సతీష్ గౌడ్ ఉప సర్పంచ్ రమేష్ గౌడ్ స్వామి మహేష్ రమేష్ గట్టు శ్రీను వెంకటేష్ రామ్ రామ్ ముత్యగిరి మరియు తదితరులు పాల్గొన్నారు



# పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం....రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**2 సంవత్సరాలలో బీరోలు గ్రామ అభివృద్ధికి 29 కోట్ల 92 లక్షలు మంజూరు**

**తిరుమలాయపాలెం మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శుక్రవారం తిరుమలాయపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బీరోలులో 2 కోట్ల 59 లక్షలతో బీరోలు నుండి ఏలువారిగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, 64 లక్షలతో ఎస్సీ కాలనీలో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, బంధంపల్లిలో 5 కోట్ల 50 లక్షలతో దమ్మాయిగూడెం నుండి సోలిపురం రోడ్డు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా బీరోలులో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ఆత్మ గౌరవంగా జీవించేలా చర్యలు చేపట్టిందని, ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక కార్యక్రమాలు అమలు చేసిందని అన్నారు. 2 కోట్ల 59 లక్షలతో బీరోలు నుండి ఏలువారి గూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు, 64 లక్షలతో నిర్మించనున్న అంతర్గత రోడ్లు, బంధంపల్లిలో 5 కోట్ల 50 లక్షలతో దమ్మాయి గూడెం నుండి సోలిపురం రోడ్డు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నట్లు మంత్రి తెలిపారు. బంధంపల్లి నుండి అస్నాబాద్ వరకు 4 కోట్ల 5 లక్షల రూపాయలతో చేపట్టిన తారు రోడ్డు, కట్టెల పాడు నుంచి బీరోలు వరకు 6 కోట్ల 50 లక్షలతో తారు రోడ్డు, చౌటపల్లి బీరోలు రోడ్డుకు 3 కోట్ల 20 లక్షల కల్వర్టు నిర్మాణం, కూసుమంచి బీరోలు రోడ్డుకు 2 కోట్లతో కల్వర్టు నిర్మాణం, బీరోలు నుంచి మేడేపల్లికి కోటి 87 లక్షలతో తారు రోడ్డు, బీరోలు నుంచి మేడేపల్లి రోడ్డు సిడీ పనులకు 30 లక్షల రూపాయలు, బీరోలు పెద్ద చెరువు మరమ్మత్తుకు 2 కోట్ల 25 లక్షలు, 80 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు, 15 లక్షలతో అంగన్వాడి భవనం, 6 లక్షల రూపాయలతో త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేశామని బీరోలు గ్రామానికి ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల మూడు నెలల్లో 29 కోట్ల 92 లక్షలు ఖర్చు చేసిందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని, పేదలకు అందించే సంక్షేమ కార్యక్రమాలు, రైతును రాజును చేసేందుకు తీసుకుంటున్న చర్యలు, మహిళలు ఆత్మ గౌరవంతో జీవించేలా పలు కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. నిరుద్యోగ యువత కు గతంలో ఎన్నడూ లేని విధంగా 72 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. సాగునీరు, త్రాగునీటి సమస్య రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం భవిష్యత్తులో పేదలకు మరింత అండగా ఉంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ బీరోలు గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నూతనంగా ఎన్నిక కాబడిన పాలక వర్గానికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పేరిట ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులకు అవసరమైన శిక్షణ అందించామని, ప్రభుత్వ ఆశయాల మేరకు 99 రోజుల వ్యవధిలో పంచాయతీకి విడుదలైన నిధులు వినియోగిస్తూ గ్రామాలలో పారిశుద్ధ్యం, పచ్చదనం, చిన్న చిన్న మరమ్మత్తు పనులు చేయాలని అన్నారు. అనంతరం సమావేశంలో రాకాసితండా గ్రామంలోని ఆకేరు ముంపు బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ గృహాల మంజూరు పత్రాలను, తిరుమలాయపాలెం మండలానికి చెందిన మస్జిద్ కమిటీలకు, ముస్లిం లకు రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్లను మంత్రి అందజేశారు. అనంతరం బీరోలు గ్రామంలోని శ్రీరామ లింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ సిలారు సాహెబు, సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటీలో అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన

**చౌటుప్పల్,మార్చి 13, క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న 90 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ ఫైర్ అండ్ డిజాస్టర్ శాఖ అవగాహన సదస్సులో భాగంగా శుక్రవారం ట్రినిటీ విద్యాసంస్థలచే 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వంటగ్యాస్ వలన జరిగే ప్రమాదాలు, వాటి నివారణను జాగ్రత్తలను, చర్యలను ప్రత్యక్షంగా పిల్లలతో చేయించారు. ఫైర్ ఎక్విప్మెంట్ ఎలా వాడాలి, ఫైర్ అంటే మండడానికి అనుకూల వస్తువులు ఉదాహరణకు చెక్క, పుస్తకములు, ప్లాస్టిక్ వస్తువులు, ద్రవపదార్థాలైన ఎల్పిజి గ్యాస్, పెట్రోల్,డీజిల్, కిరోసిన్ వీటికి వేడి తోడై ఆక్సిజన్ తోడైతేనే మండుతాయి కావున వాటికి ఆక్సిజన్ అందకుండా చేయడానికి ఫోమ్ మరియు కార్బన్డయాక్సైడ్ వాడడం వేడిని చల్లార్చడానికి నీటిని,ఐస్ వాడడం వలన మంటలను ఆర్పవచునని చేసి చూపించారు. అలాగే ఏదైనా విపత్తు జరిగితే 101 ఫైర్,100 పోలీస్, 108 అంబులెన్స్ లకు కాల్ చేయాలని విపత్తు నివారణ బృందం లీడింగ్ ఫైర్ ఫైటర్ ఆర్. అనిల్ కుమార్, టెక్నికల్ ఫైటర్ కే. శేఖర్, ఫైర్ ఫైటర్లు టి ప్రసాద్, వి పాండు, వి.భాగ్య నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కెవిబి కృష్ణారావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## ప్రత్యక్ష కార్యక్రమాన్ని వీక్షించిన రైతులు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో రైతువేదికలో సాయంత్రం 5 గంటలకు ప్రధానమంత్రి పీ ఎం కిసాన్ అమౌంటు విడుదల చేస్తూ ప్రత్యక్ష కార్యక్రమాన్ని దృశ్య శ్రావణ లో వీక్షించడానికి వెంబాయి గ్రామ సర్పంచ్ అలివేలు వెంకన్న ,వార్డు సభ్యుడు ప్రసాద్, ఏ ఈ ఓ శశాంక మరియు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం




**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామం ప్రాథమిక మండల పరిషత్ పాఠశాలలో పిల్లలే ఉపాధ్యాయులైన వేళ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆకుల భవాని మాట్లాడుతూ ఏ ఏ కోరికలతో ఈ మన పాఠశాలలో ఉపాధ్యాయులుగా ఉన్నతాధికారులుగా అయ్యారో ఆ కోరికలు తీరే విధంగా మునుముందు ఆ దిశగా ఉన్నత చదువులు చదివి గొప్ప స్థానాల్లో ఉండాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి సాయి చరణ్ ఎమ్మెల్యే చరణ్, కలెక్టర్ తేరి తేష్, డీఈవో వాహినీక ఎంపీడీవో మునిధర్, ఎమ్మార్వో తేజ, ఎంఈఓ ధీరజ్, కాంప్లెక్స్ హెచ్ఎం ధనుష్, హెడ్మాస్టర్ ఆర్. రిత్విక్ ఏ ఏ పీ సి చైర్మన్ పూర్ణచంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల భవాని ఉపాధ్యాయులు మంజుల, వాణి,శిరీష,యశోద, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవిగూడెం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.. విద్యార్థులు అధికారులుగా,ప్రజా ప్రతినిధులుగా,వివిధ హోదాల్లో విధులు నిర్వహించారు..ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్,ప్రిన్సిపాల్ దనభార్గవి తో కలిసి బహుమతులు అందజేశారు..వార్డు సభ్యులు సద్దల కళ్యాణి శ్రీశైలం, నారగొని అనూష జగన్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సైదమ్మ, టీచర్లు నరసింహ,మురళి, వెంకన్న, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్లో ఫ్లైఓవర్ రోడ్డును త్వరగా పూర్తి చేయాలి

- ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం
- సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య




**చౌటుప్పల్,మార్చి 13, క్రైమ్ మిర్రర్ :** ప్రజలకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించి ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలం చెందుతుందని, చౌటుప్పల్లో ఫ్లైఓవర్ రొడ్డును త్వరగా పూర్తి చేయాలని సిపిఎం పార్టీ కేంద్రకం సభ్యులు ఎస్ వీరయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రాంతీయ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ... యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్న ప్రజా సమస్యలు ఎక్కడి వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని అన్నారు. పారిశుద్ధ్యం లోపం, తాగునీటి సమస్యపై ప్రత్యేక చొరవ చూపి ప్రజాపార్కులను ఏర్పాటు చేయాలన్నారు. అధిక వర్షాలు సంభవించినప్పుడు వరదల కారణంగా కాలనీలలోకి నీరు వస్తుందని, డ్రైనేజీ పకడ్బందీగా ఏర్పాటు చేయాలని అన్నారు. చౌటుప్పల్ లో ఫ్లైఓవర్ రోడ్డును త్వరగా పూర్తి చేయాలని, వంద పడకల ఆసుపత్రిని, త్వరగా ప్రారంభించాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, పూర్తిస్థాయిలో అంతర్గత రోడ్ల నిర్మాణం చేసి కోతులు, కుక్కలు, పందుల, దోమల, బెడద నుండి ప్రజలను కాపాడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలపై ప్రజలతో నిరసన, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ధరలను పెంచి సామాన్యులపై పెనుబారాలు మోపుతుందని అన్నారు. దేశంలోని సామాన్య ప్రజలు బ్రతికే పరిస్థితి లేదని అన్నారు. సిపిఎం ప్రజా పోరాటాలకు ప్రజా విరాళం అందించి సమస్యల పరిష్కారంపై జరిగే ఉద్యమాలకు ప్రజలు బాసటగా నిలవాలన్నారు. ఇంటింటి సిపిఎం ప్రజా సమస్యల అధ్యయనం, ఏప్రిల్ నెలలో స్థానిక సమస్యలపై గ్రామీణ పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. జిల్లాలో మూసి ప్రక్షాళన చేసి గోదావరి జలాల వినియోగంపై డి పిఆర్, ప్రకటించి నిధులు విడుదల చేయాలని అన్నారు. అలాగే పిల్లాయి పల్లి కాలువ, ధర్మారెడ్డి పల్లి కాల్వ, భూ నాదిగాని కాల్వ, భీమలింగం కాల్వ ,ఆసిఫ్ సహార్ కాల్వ, పరిధిలో ఎస్టీపీలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేలు, మహిళలకు ప్రతినెల 2500, పెన్షన్ల పెంపు ఆడపిల్ల పెండ్లికి ప్రభుత్వ భరోసా, ఉద్యోగాల కల్పన, మొదలగు హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, నాయకులు మా టూరు బాలరాజు ,బూరుగు కృష్ణారెడ్డి, శ్రీనివాసాచారి, జిల్లెల్ల పెంటయ్య, ఎండి పాషా, గంగాదేవి సైదులు, గోశిక కరుణాకర్ ,రాగిరి కిష్టయ్య, దోనూరి నర్సిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, సిర్పంగి స్వామి శివ ,బండారు నరసింహ, బత్తుల దాసు, చిర్క సంజీవరెడ్డి, అశోక్ రెడ్డి, అంజిరెడ్డి, ముత్యాలు, శివ మధు కృష్ణ ,తడక మోహన్, నరసింహ చారి పాల్గొన్నారు.


# యుద్ధ నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలో పెన్షనర్ల ప్రదర్శన ధర్నా




**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** భారత ప్రభుత్వం యుద్ధ నివారణ చర్యలు చేపట్టి నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచాలని డిమాండ్ చేస్తూ పెన్షనర్లు నగరంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారు. యుద్ధం వద్దు శాంతి ముద్దు ప్రపంచ శాంతి వర్ధిల్లాలి మానవహననాన్ని ఆపాలి పర్యావరణాన్ని కాపాడాలని పెన్షనర్లు ప్లకార్డులు చేతపట్టి వైరా రోడ్ లోని పెన్షనర్స్ భవన్ నుండి అంబేద్కర్ విగ్రహం వద్దకు ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య టి వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల ఉద్యోగ విరమణ ప్రయోజనాలు ఇవ్వకుండా గత రెండు సంవత్సరాల నుండి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న సమయంలో యుద్ధాన్ని ఆసరాగా చూపి నిత్యవసర వస్తువుల ధరలను పెంచడంతో రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర ప్రభుత్వం తక్షణమే యుద్ధ నివారణ కు పూనుకోవాలని తద్వారా నిత్యవసర వస్తువుల ధరలను అదుపులో ఉంచాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఏకపక్షంగా ఇరాన్ పై దాడులు నిర్వహించడంతో దాని ప్రభావం భారతదేశంలో పడుతున్నదని బడి పిల్లలు అని చూడకుండా పాఠశాలల మీద బాంబులు వేయటం న్యాయం కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాలు విడుదల చేయాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి ఆర్ వెంకట్ నారాయణ ఉపాధ్యక్షులు ఎస్ పూర్ణచందర్రావు కార్యదర్శి టి జనార్ధన్ పి జానయ్య సీనియర్ నాయకులు సి బాబురావు తో పాటు ఖమ్మం నగర శాఖ నాయకులు పి బసవరావు ఆర్ రాధాకృష్ణ దొడ్డ రమేష్ జి ఆదినారాయణ నాగేశ్వరరావు సిహెచ్ బాబు సత్యనారాయణ వెంకటపతి రాజు ఆంజనేయులు పని రాజ్ కుమార్ గోవిందు మోహన్ దాస్ వెంకటేశ్వర్లు భాస్కర్ రెడ్డి గురవయ్య సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- పంచాయతీ వార్డు మెంబర్లకు రెండో విడత శిక్షణ
- శిక్షణ సర్టిఫికెట్లు అందజేత
- జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి
- ఎంపీడీవో బి సందీప్ కుమార్



**చౌటుప్పల్. మార్చి 13. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన వార్డు మెంబర్లకు శుక్రవారం రెండవ విడత వార్డు మెంబర్ల శిక్షణ ముగింపు సందర్భంగా జిల్లా పరిషత్ యాదాద్రి భువనగిరి ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభారాణి, ఎంపీడీవో సందీప్ కుమార్ లు ముఖ్యఅతిథిలుగా విచ్చేసి వార్డు మెంబర్లకు సూచనలు పలు విషయాలను వివరించి గ్రామ అభివృద్ధికి, ప్రజల అవసరాలను నిరంతరం ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలియజేసినారు. శిక్షణలో పాల్గొన్న వార్డ్ మెంబర్లకు సర్టిఫికెట్లను వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి సందీప్ కుమార్,సూపర్డెంట్ బి విజయకుమార్, పంచాయతీ కార్యదర్శులు, టిఓటి లు శ్రీకాంత్, శివశంకర్, వెంకటేష్, వినయ్ పాల్గొన్నారు.

# బొజ్జగూడెం తండా శ్రీ కోదండరామ స్వామి ఆలయ కమిటీ ఎన్నిక

**అనంతగిరి మార్చి 13 ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని బొజ్జగూడెం తండా గ్రామ శ్రీ కోదండరామ స్వామి ఆలయ నూతన కమిటీనీ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.చైర్మన్ గా ధారావత్ రమేష్,వైస్ చైర్మన్ గా ధారావత్ లచ్చిరాం,ట్రెజరీగా గుగులోతు రవి,కార్యదర్శిగా ధారావత్ ఠాగుర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయ కమిటీ సభ్యులుగా ధారావత్ శంకర్ (మేస్త్రి),భూక్యా మత్రు,ధారావత్ సుక్యా,ధారావత్ సైదులు,మండాన్ బాబు,మండాన్ బాలాజీ,భానోత్ రాజేష్,ధరావత్ సైదులు,భానోత్ సైధా,ధారావత్ బాలాజీ,ధారావత్ సూక్యా,గుగులోతు వస్రాం,ధారావత్ వెంకట్రాం, గుగులోతు హరియా, ధారావత్ వీరన్న,ధారావత్ రాజీవ్, ధారావత్ రామ,భానోత్ కీసు, ధారావత్ కృష్ణా,ధారావత్ వినోద్, భానోత్ రెడ్యా,ధారావత్ నాగేంద్ర,ధారావత్ రాంకోటి, వాంకడోతు గొబ్రీ,ధారావత్ శేఖర్,ధారావత్ రాంప్రసాద్, ధారావత్ రాము,మాళి తులసిరాం,ధారావత్ రామోజీ,భానోత్ హరియ లను ఎన్నుకున్నారు.ఈ చైర్మన్ ధారావత్ రమేష్



మాట్లాడుతూ కోదండరామస్వామి ఆశీస్సులతో దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.రానున్న సీతారామచంద్రస్వామి కల్యాణం కమిటీ సభ్యుల సహకారంతో అంగరంగవైభవంగా నిర్వహిస్తామని అన్నారు.అదేవిధంగా సుమారు70 లక్షల విలువ చేసే 12 కుంటల స్థలాన్ని ఆలయం కోసం దానం చేసిన ఆలయ స్థల దాత మాజీ సర్పంచ్ భానోత్ వెంకటేశ్వర్లు లక్ష్మిభాయి దంపతులు,వారి కుటుంబ సభ్యులకు ఆయన కమిటీ తపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని తాళ్ళ సింగారం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వపరి పాలన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలను పోషించి పలువురిని అలరింప చేశారు. కలెక్టర్ గా సాత్విక్,డిఈవో గా పల్లవి ఎంఈవో గా. శ్రీ వర్షిణి, ఎస్ఎంసి చైర్ పర్సన్ మోక్ష, ప్రధానోపాధ్యాయులు గా అవంతిక పాత్రలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మర్రు శ్రీనివాస రావు మాట్లా డుతూ విద్యార్థుల నుండే జీవిత లక్ష్యాన్ని ఎంచుకొని తమ లక్ష్య నిరంతరం కృషి చేయాలని సూచించారు.ఈనాటి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుగులోతు సోమాని, వీరమల్ల సైదులు,గోసుల. వెంకన్న, రాంబాబు, ఎస్ఎంసి చైర్మన్ ఝాన్సీ పాల్గొన్నారు.

## జైపాల్ యాదవ్ ను పరామర్శించిన ఉప్పల వెంకటేష్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాతృమూర్తి మంగమ్మ దశదినకర్మ కార్యక్రమం శుక్రవారం జైపాల్ యాదవ్ స్వగ్రామం చెల్లంపల్లిలో నిర్వహించారు. మాజీ తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కార్యక్రమంలో పాల్గొని జైపాల్ యాదవ్ను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, మాజీ జెడ్పిటిసి పద్మ నర్సిమా ముదిరాజ్, మాజీ సర్పంచ్ జ్యోత్తయ్య, వెల్జాల్ సర్పంచ్ వెంకటేష్, వెంకటేష్ అన్న మిత్రమండలి ముఖ్య నాయకులు బుచ్చి బాబు, చౌటి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి పరీక్షలకు భద్రతా ఏర్పాట్లు

**విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్ఐ శ్రీధర్**



**రామకృష్ణాపూర్, మార్చి 13 (క్రైమ్ మిర్రర్):** పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో రామకృష్ణాపూర్ పట్టణంలోని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పట్టణ పరిధిలోని తవక్కల్ హైస్కూల్, బి.ఎల్ ఆల్ఫోన్స కాన్వెంట్ హైస్కూల్లలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే పరీక్ష కేంద్రాల నుంచి 500 మీటర్ల పరిధిలోని జిరాక్స్ సెంటర్లను మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మూసివేయాలని ఆదేశించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులందరికీ పోలీసులు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు సంవత్సరం పొడవునా కష్టపడి చదివిన పాఠాలను ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షల్లో రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. నిషేధాజ్ఞలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీధర్ హెచ్చరించారు.

## పదో తరగతి వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** నేటి నుండి జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాధికారి రాములు నాయక్ తెలిపారు. శుక్రవారం 10వ తరగతి పరీక్షల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాముల్ నాయక్ మాట్లాడుతూ మండలంలో జడ్పిహెచ్ఎస్ నూతనకల్, విజయ మేరీ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, నూతనకల్ జడ్పీహెచ్ఎస్ లో 212 మంది విద్యార్థులు, విజయ మేరీ స్కూల్లో 200 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. 2 సెంటర్లకు గాను 29 మంది ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్స్ గా నియమించామని, ఇన్విజిలేటర్స్ తీసుకోవటం జరుగుతుందని తెలిపారు.పదవ పరీక్ష పకడ్బందీగా సామరస్యంగా సజావుగా జరిగేటట్లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరిండెంట్ కట్ట కృష్ణయ్య,డివో మోతే శ్రీనివాస, సిఎస్ బాల్తు శ్రీనివాస్,డివో అశోక్, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.





## మలబార్ గోల్డ్ & డైమండ్స్ ఆభరణాల ఎగ్జిబిషన్ ప్రారంభం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** మలబార్ గోల్డ్ & డైమండ్స్, ఖమ్మం షోరూంలో మలబార్ గోల్డ్ & డైమండ్స్ ఆభరణాల ప్రదర్శన ప్రారంభమైంది . ఈ ప్రదర్శన మార్చి 21 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు . ప్రత్యేకంగా మగువల అందాన్ని మరింత మైమరిపించేలా లైట్ వెయిట్ జ్యువలరీ సరికొత్త డిజైన్స్ ఇప్పుడు మన ముంగిట మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ తీసుకొచ్చిందని అన్నారు . రోజువారి ఉపయోగానికి లైట్ వెయిట్ జ్యువలరీ మరియు పెళ్ళిళ్ళకు సరికొత్త డిజైన్స్ ఎగ్జిబిషన్లో ప్రత్యేకంగా ప్రదర్శించడం జరుగుతుందని పేర్కొన్నారు . అంతేకాదండోయ్ 18కట్ (క్యారెట్) జ్యువలరీ కూడా ఈ షోలో ప్రత్యేకమైన ఆకర్షణగా నిలుస్తుంది . ఈ షోలో గోల్డ్ , జేమ్స్టోన్ ఆభరణాల తరుగు పై అప్ టూ 50% మరియు డైమండ్ వేల్యూ పైన 30% వరకు డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు . అదేవిధంగా మన మలబార్ గోల్ట్ అండ్ డైమండ్స్ షోరూం లో కొనుగోలు చేసిన ఆభరణాలకు ఒక సంవత్సరం పాటు ఉచిత ఇన్సూరెన్స్ మరియు లైఫ్ పీమ్ ఫ్రీ మెయింటనెన్స్ సౌకర్యం ఉంటుందని అన్నారు . ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ ఎం.విష్ణు , అసిస్టెంట్ స్టోర్ హెడ్ నిహాడ్ , స్టోర్ మేనేజర్ కిషన్ రావు , అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ విష్ణు , విజయ్ , మార్కెటింగ్ ఇంచార్జి రామ కృష్ణ , కస్టమర్స్ డాక్టర్ రాధికా , భార్గవి , అలేఖ్య , అష్మిత , సుజాత తదితరులు పాల్గొన్నారు .

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల హామీ, జాబ్ క్యాలెండర్ పై ప్రశ్నించడానికి నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు టిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని టిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి అధికారం చేతికి వచ్చాక రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా తయారయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు నిరుద్యోగుల పక్షాన పోరాడుతున్న టిఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడం ప్రజాస్వామికమని అన్నారు. వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. నాయకులు దారమోని గణేష్, నక్క ప్రదీప్, బుశిపాకుల రామకృష్ణ, బండి నారాయణ మూర్తి, జోగు విష్ణు ఉన్నారు.



# లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలి: టీ.సాగర్

**చౌటుప్పల్,మార్చి 13, క్రైమ్ మిర్రర్:** కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మార్చి 14 నుండి గ్రామాల్లో ప్రచారం, రాష్ట్రపతికి వినతి పత్రాలు పంపడం,మార్చి 23న రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ లో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ సాగర్ పిలుపునిచ్చారు. పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ...భారతదేశం అమెరికాతో చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని,4 లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని, విద్యుత్ బిల్లు 2025, విత్తన బిల్లు 2025 ఉపసంహరించాలని అన్నారు. బహుళ జాతి కంపెనీల విత్తనాలను దిగుమతి చేసుకోవడం, ఇష్టానుసారంగా వసూలు చేసే స్వేచ్ఛ , విత్తనాల బ్లాక్ మార్కెటింగ్ చేయడానికి అనుమతించే కొత్త విత్తన బిల్లును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం భారతదేశం యొక్క సార్వభౌమత్వాన్ని , స్వావలంబనను అమెరికాకు అప్పగించిందని ఆరోపించారు . కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరిస్తున్నదని జీఎస్టీ వసూళ్లలో రాష్ట్రాలకు 60 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో




రైతుల నిర్వహిస్తున్న పోరాటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదే రకంగా ప్రధాన ప్రతిపక్షం అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మేక అశోక్ రెడ్డి, మాటూరి బాలరాజు గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, చీరికఅలివేలు, జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, బోయిన ఆనంద్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ చీరిక సంజీవరెడ్డి, దొ నూరు నర్సిరెడ్డి,కందాడి సత్తిరెడ్డి, ఆకుల ధర్మయ్య, తుమ్మల నర్సిరెడ్డి, గూడూరు బుచ్చిరెడ్డి, పగిల్ల లింగా రెడ్డి,బొమ్మగాని శంకరయ్య, పొట్ట శ్రీను,బొడ్డు అంజిరెడ్డి బూరుగు కృష్ణారెడ్డి లు పాల్గొన్నారు.

# ప్రయాణికుల కష్టాలు తీర్చిన సర్పంచ్ నర్సింహ

**రాంరెడ్డిపల్లిలో ఆగనున్న ఎలక్ట్రిక్ బస్సులు!**

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** చండూరు మార్గంలో ప్రయాణిస్తున్న ఎలక్ట్రిక్ బస్సులు, తమ గ్రామం వద్ద నిలపడం లేదని ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై, రాంరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ లపంగి నరసింహ స్పందించారు. ఈ మేరకు నల్గొండ డిపో మేనేజర్కు, ఆయన వినతి పత్రం అందజేశారు. నల్గొండ నుండి హైదరాబాద్ వెళ్లే ఎలక్ట్రిక్ బస్సులు, మార్గమధ్యలో ఉన్న రాంరెడ్డిపల్లి గ్రామం వద్ద డ్రైవర్లు బస్సులను ఆపడం లేదని, దీనివల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సర్పంచ్ తన లేఖలో పేర్కొన్నారు. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు, ప్రయాణికుల సౌకర్యార్థం బస్సులను, రాంరెడ్డిపల్లి వద్ద నిలిపేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిపో మేనేజర్ను కోరారు. సర్పంచ్ విన్నపంపై నల్గొండ డిపో మేనేజర్ వెంటనే స్పందించారు. ప్రయాణికుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొని, సదరు మార్గంలోని స్టేజ్ నంబర్ 141ని అధికారికంగా గుర్తించి, ఇకపై ఆ ప్రాంతంలో ఎలక్ట్రిక్ బస్సులను నిలిపి, ప్రయాణికులను ఎక్కించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే స్పందించి, ప్రజల సమస్యను పరిష్కరించినందుకు డిపో మేనేజర్కు, సర్పంచ్ లపంగి నరసింహ కృతజ్ఞతలు తెలియజేశారు.




ఈ నిర్ణయం వల్ల రాంరెడ్డిపల్లి, చుట్టుపక్కల గ్రామస్తులకు రవాణా సౌకర్యం మెరుగుపడనుంది.

# విద్యార్థులకు పదవ తరగతి తొలి మెట్టు

**పది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత...**

**ఏసీపీ పి.మధుసూదన్ రెడ్డి**

**మండల విద్యాధికారి ఈ. గురువారావు**

**చౌటుప్పల్.మార్చి 13. క్రైమ్ మిర్రర్ :** పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దని, ప్రశాంతతతో పరీక్షకు హాజరు కావాలని చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ విద్యాలయం, అంకిరెడ్డి గూడెం మైనార్టీ గురుకుల పాఠశాల, అంకిరెడ్డి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఓరగంటి ఎట్టయ్య అంజమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుమారుడు వరగంటి శ్రీనివాస్ గౌడ్ సమకూర్చిన 300 పరీక్ష ప్యాడ్లు, పెన్నులను ఏసీపీ మధుసూదన్ రెడ్డి, మండల విద్యాధికారి ఈ గురువారావుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... పదవ తరగతి ప్రతి విద్యార్థికి తొలిమెట్టు అని తెలిపారు. ఉన్నత శిఖరాలు అధిరోహించిన ప్రతి వ్యక్తి ప్రభుత్వ పాఠశాలలోనే చదివాడని అన్నారు. విద్య పేదరికానికి అడ్డు కాదని చెప్పారు.విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా, ఇష్టంతో చదివి ఉత్తీర్ణులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్, కౌన్సిలర్లు బత్తుల వాణి విప్లవ గౌడ్, బద్రి గాలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవాని, బాలకృష్ణ, శివ జ్యోతి, నాయకులు తూర్పునూరి రవి గౌడ్, బొమ్మిరెడ్డి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# రజకులను ఎస్సీలుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరిన గోపి రజక

**18 రాష్ట్రాల్లో ఎస్సీలు,11 రాష్ట్రాల్లో ఓబీసీలుగా**

**వికారాబాద్, మార్చి 13(క్రైమ్ మిర్రర్):** దేశవ్యాప్తంగా ఒకే కులవృత్తి చేసే ఏకైక కులం రజకులని అలాంటి కులానికి భిన్న రిజర్వేషన్లు తగదని గోపి రజక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా నందిగామలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మండల అధ్యక్షులు చాకలి మొగులప్ప అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకుని 56/84 ఆర్డినెన్స్ ను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని 26 డిసెంబర్ 2016 లో రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఎస్సీ అంశాన్ని లేవనెత్తారు కాబట్టి వారే ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరిన గోపి రజక. ఎస్సీ రిజర్వేషన్ చేత ఉత్తర భారతదేశంలో ఏ విధంగానైతే అభివృద్ధి చెందుతున్నారో మిగత 11 రాష్ట్రాలకు ఎస్సీ జాబితాలో చేర్చి అభివృద్ధికి పునాదులు వేయాలని , రజకుల జీవితాల్లో ఆనందాన్ని నింపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ముఖ్యనాయకుల సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, చంద్రప్ప,బుగ్గప్ప,బీమప్ప,రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

**ఎంపీడీవో సునీత**

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** గ్రామ పంచాయితీ వార్డ్ సభ్యులు గ్రామాభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలని ఎంపీడీవో సునీత సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వార్డ్ మెంబర్ల శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి వార్డ్ సభ్యులు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వార్డ్ సభ్యుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. గ్రామంలో పరిశుభ్రత, మంచినీటి సౌకర్యం, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వార్డ్ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ తాళ్లపల్లి వెంకన్న, నూతనకల్ ఉపసర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

